పశు ఆరోగ్య రక్షణకు హెరిటేజ్ డెయిరీ కృషి

విశాలాంధ్ర - అచ్యుతాపురం: పాడిరైతుల పశువుల ఆరోగ్య రక్షణకు ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు. గురువారం మూల కొత్తూరు గ్రామంలో హెరిటేజ్ డెయిరీ ఆధ్వర్యంలో పాడిరైతుల పశువులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డెయిరీ వైద్యులు హేమ సుందర్ పశువులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా శేషు మాట్లాడుతూ పాడిరైతులు ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రాము, కోటేశ్వరరావు, యు.సత్తిబాబు, గంగన్న, కామరాజు, జోగునాయుడు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

హైడ్రా పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని నిలుపు చేయాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి

విశాలాంధ్ర - దేవరాపల్లి: దేవరాపల్లి మండలంలో చింతలపూడి పంచాయతీ బలిపురం గ్రామంలో హైడ్రా ప్రాజెక్ట్ నిర్మాణాన్ని నిలుపు చేయాలని సీపీఐ అనకాపల్లి జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామనాయుడు డిమాండ్ చేశారు. సీపీఐ బృందం బలిపురం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ఉన్న అటవీ సంపదని దోచుకునే పద్ధతిలో వ్యవహరిస్తోందన్నారు. హైడ్రా ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం వలన సుమారుగా 24 గిరిజన గ్రామాల ప్రజలు నష్టపోతారన్నారు. జీడి, మామిడి తోటలు సాగు ద్వారా జీవనోపాధి చేసుకుంటూ వారు జీవనం సాగిస్తున్నారని, వారిని రోడ్డున లాగడం సరికాదన్నారు. ఆరోగ్య సమస్యలు ఏర్పడటం, జీవన భృతి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని దీన్ని మనమంతా కలిసి వ్యతిరేకించవలసిన అవసరం ఉందన్నారు. హైడ్రా పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టే నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోకపోతే గిరిజనులతో మండల రెవెన్యూ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికంగా నివసిస్తున్న మాసాల దేవుడు, బురిగి కనకరాజు, మూలగుమ్మ కుమారి, జద్దేద కుమార్, అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డివల్లి అప్పలరాజు, సమితి సభ్యులు గొర్రెల దేవుడు, బాబు సత్యనారాయణ, వేమల కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ బాధ్యత అందరిదీ: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: రోడ్డు ప్రమాదాల నివారణ బాధ్యతను అందరూ సమిష్టిగా తీసుకుంటేనే నివారణ సాధ్యమని కలెక్టర్ విజయ్ కృష్ణన్ అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల భాగంగా గురువారం జిల్లా కేంద్రంలో గల రింగ్ రోడ్డు కూడలి నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు కొనసాగిన అవగాహన ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఏడాది రహదారి భద్రత ప్రచారానికి సంబంధించి "శ్రద్ధ వహించండి" అనే నినాదంతో జాతీయ రహదారుల భద్రత మాసోత్సవాలను జనవరి 16 నుంచి ఫిబ్రవరి 15 వరకు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. రహదారుల ప్రమాదాల నియంత్రణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రహదారి ప్రమాదాలను నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. హెల్మెట్ ధారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మానవ తప్పిదాల వల్లే 75 శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పరిమితికి మించివేగం, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే కార్యక్రమాలను ముమ్మరం చేయాలని సూచించారు. శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వారి ప్రాణాలకు ప్రమాదమనే అంశంపై అవగాహన పెంచాలన్నారు. ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమావళి, జాతీయ రహదారులపై వాహనాలు నడిపే క్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి జి.మనోహర్, రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు, పెద్ద ఎత్తున విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతలో రాజీ పడొద్దు: ఎమ్మెల్యే కొణతాల

విశాలాంధ్ర - అనకాపల్లి: మండలంలోని మేజర్ పంచాయతీ తుమ్మపాల చిన్ని బాబు కాలనీలో కొణతాల అప్పలరాజు ఇంటి వద్ద నుంచి ఫారం గోర్జు వరకు 30 లక్షలు ఎన్ఆర్జిఎస్ నిధులతో జరుగుతున్న సిమెంటు రోడ్డు పనులను శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన డిఈ వేణుగోపాల్, ఏఈ బాలజీ జప్పారావు, కాంట్రాక్టర్లను నాణ్యత విషయంలో రాజీ పడొద్దు అని ఆదేశించారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పల్లె పండుగ అనే కార్యక్రమంతో గ్రామాలలో సిసి రోడ్లు, సిసి డ్రైన్లు పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. అక్కడ ఉన్న స్థానిక ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ రోడ్డు మా చిరకాల వాంఛ అని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మాకు చాలా మంచి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ప్రజలు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ కర్రీ బాబి, రాపేటి రామ్ కుమార్, సాగునీటి సంఘం అధ్యక్షులు పీలా సీతారామ్ , మండల కోర్ కమిటీ సభ్యులు పీలా తాతు నాయుడు, ఆడారీ గోవిందరావు, జిల్లా టెలికం మాజీ సభ్యులు పీలా విశ్వేశ్వరరావు, కొణతాల రమణ బాబు, గాలి జగదీష్, కరణం శ్రీను, కోన అప్పారావు, కోన దుర్గేస్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో బంగారు పతకాలు

విశాలాంధ్ర - చోడవరం: జాతీయ స్థాయి ఏడవ ఓపెన్ తైక్వాండో పోటీల్లో ఉమ్మడి జిల్లా చోడవరంలో శిక్షణ పొందిన సహస్ర స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు పలు పతకాలు సాధించినట్లు విశాఖ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు, కోచ్ పల్లం మురళీ కృష్ణ గురువారం మీడియాకు తెలియజేశారు. ఈ నెల 18 నుండి 20 వరకు ఉత్తర ప్రదేశ్, లక్నోలో రాజాజీ పురం మిని ఇండోర్ స్టేడియంలో జరిగిన 7వ ఓపెన్ జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో ఉమ్మడి జిల్లా చోడవరంలో శిక్షణ పొందిన సహస్ర స్పోర్ట్స్ అకాడమీ (ఆరిలోవ) విద్యార్థులు కొల్లిపార తన్విత్ ఉదయ్, సబ్ జూనియర్ ఇండివిజల్ పూమ్ సేలో బంగారు పతకం, క్యోరుగి అండర్ 32 డివిజన్‌లో కాంస్య పతకం, కెడేట్ ఇండివిజల్ పూమ్ సేలో బంగారు పతకాలు సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను టీమ్ కోచ్‌లు కె.ప్రదీప్ కుమార్, గండి శేఖర్ బాబులను, తైక్వాండో ఫేడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టి.హర్ష వర్ధన్ ప్రసాద్, సెక్రటరీ చంద్ర మౌళి, ఉపాధ్యక్షులు తైక్వాండో శ్రీను, జాయింట్ సెక్రటరీ డివి చారి, ట్రెజరర్ లక్ష్మి నారాయణ, జిల్లా అసోసియేషన్ సెక్రటరీ పి.గణేష్ కుమార్, ట్రెజరర్ చంద్ర శేఖర్ అభినందించారు.

బోధవలసలో పశు ఆరోగ్య శిబిరం

విశాలాంధ్ర - సబ్బవరం: మండలంలోని బోదువలస గ్రామంలో గురువారం నిర్వహించిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ నేబర్తి శ్రీనివాస్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు ఆరోగ్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పశు ఆరోగ్య శిబిరంలో 18 పశువులకి వైద్య పరీక్షలు, 32 పశువులకు గర్భకోశ చికిత్సలు, 8 పశువులకు చూడి తనిఖీలు, 54 దూడలకి నట్టల నివారణ మందులు, అలాగే గొర్రెలకి నట్టల నివారణ మందులు వేసినట్లు తెలిపారు. పశువులకు పేడ పరీక్షలు చేసినట్లు గుల్లేపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ బి.సంధ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరిపాక పశు వైద్యాధికారి డా. ఎస్.స్వర్ణలత, విఎ లక్ష్మణరావు, పశు సంవర్ధక శాఖ సహాయకులు ఎ.రమేష్, డి.రమేష్, గోపాలమిత్ర దేముడుబాబు, ల్యాబ్ టెక్నిషియన్ మల్ల శంకర్, మాజీ సర్పంచ్ గంతకోరు సూర్యనారాయణ, కంచిపటి రాంబాబు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చలిసింగం గిరిజనుల రహదారి కష్టాలకు చెక్

జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

విశాలాంధ్ర - రావికమతం/రోలుగుంట: మండలంలోని చీమలపాడు పంచాయతీ ఏజెన్సీ గ్రామం చలిసింగం గ్రామంలో తారు రోడ్డు నిర్మాణానికి అడ్డంగా నిలిచిన అటవీశాఖ అభ్యంతరాలకు జిల్లా కలెక్టర్ విజయకృష్ణ గురువారం చెక్ పెట్టారు. మూడు కిలోమీటర్లు కాలి నడకన ఈ గ్రామానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ గిరిజనుల హర్షధ్వానాల మధ్య తారు రోడ్డు నిర్మాణానికి అడ్డంకిగా నిలిచిన అటవీశాఖ అభ్యంతరాలను తొలగిస్తున్నట్టు ఎమ్మెల్యే రాజుతోపాటు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ప్రకటించారు. వీలైనంత త్వరలో రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఈఈ వీరమ్ నాయుడుకు సూచించారు. సుమారు 300 మంది నివసిస్తున్న ఈ గ్రామనికి కాలిబాట ద్వారా మాత్రమే చేరుకోవాల్సి ఉంది. దీంతో అత్యవసర వైద్య చికిత్స, గర్భిణీల ప్రసవం, బాలింతల వైద్యంలకు డోలీలే శరణ్యం. ఈ కష్టాల నుంచి తమను కాపాడాలని గ్రామ గిరిజనులు గత కొంతకాలంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు వద్ద మొరపెట్టుకుంటున్నారు. గత ఏడాది జనవరిలో ఈ రహదారి నిర్మాణానికి రెండు కోట్ల 65 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయి. టెండర్ కూడా పూర్తయింది. ఈ రోడ్డు అటవీ ప్రాంతంలో ఉన్నందున అటవీశాఖ అధికారులు రోడ్డు నిర్మాణానికి అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ అభ్యంతరాలు తొలగించి రోడ్డు నిర్మాణనికి సహకరించాలని చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు గత 6 నెలలుగా జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నారు. గ్రామస్తులు కూడా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి తమ గోడు వెళ్ళబుకున్నారు. వీటన్నిటికీ స్పందించిన జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ జిల్లా అటవీశాఖ అధికారి శామ్యూల్‌తో చర్చించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సామ్యూల్, నర్సీపట్నం ఆర్డీవో వివి రమణ, తహశీల్దార్ బి.వెంకటరమణ, చోడవరం జనసేన ఇన్‌చార్జ్ పివి ఎస్ఎన్ రాజు, మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు రాజాన కొండనాయుడు, చీమలపాడు సర్పంచ్ వంజరి గంగరాజు, కొత్తకోట సీఐ కోటేశ్వరరావు, ఎస్సై ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

విశాలాంధ్ర - గొలుగొండ: నేతాజీ సుభాష్ చంద్రబోస్ అడుగుజాడల్లో ప్రజలందరూ నడవాలని హిమగిరి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ ఎం.సత్తిబాబు అన్నారు. గురువారం మండలంలోని కృష్ణదేవిపేట ప్రభుత్వ కళాశాలలో సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వ లన చేసి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ సెక్రెటరీ ఎం.సత్తి బాబు, కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీహరి తదితరులు మాట్లాడుతూ ధనిక కుటుంబంలో పుట్టి దేశ స్వాతంత్ర్యం కోసం ఉన్నత ఉద్యోగాన్ని వదిలి అనేక ఉద్యమాలు చేశారన్నారు. అటువంటి మహనీయుడు జయం తిని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అదనపు ప్రిన్సిపాల్ రుత్తల గంగరాజు, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రోగ్రాం ఇన్‌చార్జ్ సిహెచ్‌విఎస్ఆర్ ప్రసాద్, సనాతన సేవ ఫౌండేషన్ జిల్లా ఇన్‌చార్జ్ సిహెచ్ మాలకొండయ్య, అల్లూరు జిల్లా బీజేపీ నాయకులు అరిమెల రాజు, సమిరెడ్డి దారకొండ, అల్లూరి జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు లిఫ్ట్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ గౌరవ అధ్యక్షుడు వి.అప్పారావు, అధ్యాపకులు అంకంరెడ్డి శీనివాస్, గోవిందు, నాగేశ్వరి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెదగోగాడలో లేగ దూడల ప్రదర్శన

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని పెదగోగాడ గ్రామంలో జిల్లా పశు గణాభివృధి సంస్థ ఆధ్వర్యంలో గురువారం లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెదగోగాడ, అడవిఅగ్రహారం, జి.కొత్తపల్లి, తురువోలు, అర్జునగిరి గ్రామాల పాడి రైతులు సంవత్సరం లోపు వయసు గల జెర్సీ, హెచ్ఎఫ్, ముర్రా గేదె జాతి లేగ దూడలను తీసుకు వచ్చారు.

మాడుగుల ఏరియా పశు వైద్య శాల సహాయ సంచాలకులు చిట్టినాయుడు, డియల్‌డిఏ సౌజన్య, ఖండివరం డా గణేష్ పాడి రైతులకు పలు సూచనలు చేశారు. ఉత్తమ ప్రదర్శనలో ఉంచిన దూడలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు కే.రాఘువమ్మ, సర్పంచ్ పైలా అచ్చియ్యమ్మ, రెడ్డి రాము, రెడ్డి సన్యాసినాయుడు, కొల్లి సూరినాయుడు, సిబ్బంది వర్మ, సాయి రాజేష్, అర్జున మాధవి, శ్రీను, గంగునాయుడు, అప్పలనాయుడు పాల్గొన్నారు.

అవంతిలో జాతీయ సాంకేతిక సమావేశం గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - మాకవరపాలెం: అనకాపల్లి జిల్లా మాకవరపాలెం అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో జనవరి 31, ఫిబ్రవరి 1 తేదీల్లో సినర్జీ 2025 పేరుతో జాతీయ స్థాయిలో సాంకేతిక సమావేశాన్ని నిర్వహించనున్నారు. అవంతి విద్యా సంస్థలు వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా. సి.మోహనరావు వివిధ శాఖాధిపతులు, అధ్యాపకులు, కళాశాల విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో గోడపత్రికను ఆవి ష్కరించారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక నమూనాల ప్రదర్శన, పరిశోధన పత్రికలపై ఉపన్యాసం, ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలలో నిష్ణాతులైన అధ్యాపకులచే ప్రస్తుత సాంకేతికత పోకడలపై ఉపన్యాసాలు, ప్రశ్న వినోదం వంటి పోటీలు నిర్వహించనున్నారు. అన్ని కార్యక్రమాల్లో పాల్గొని సాంకేతిక విజ్ఞానాన్ని సంపాదించాలని కళాశాల చైర్మన్, ప్రిన్సిపాల్ సూచించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ.10000/-, ద్వితీయ బహుమతిగా 5000/- నగదు బహుమతి ప్రదానం చేయనున్నారు.

పెట్టుగోళ్లపల్లిలో పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని పెట్టుగోళ్లపల్లి గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. చిన్నగుమ్ములూరు పశు వైద్యశాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరానికి రైతులు పశువులను తీసుకొని వచ్చి పరీక్షలు చేయించారు. అనంతరం పశువులకు సంబంధించి పాల ఉత్పత్తి పెరగడానికి, ఆరోగ్యంగా ఉండడానికి మందులను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డి.వంశీ కృష్ణ, స్థానిక టీడీపీ సీనియర్ నాయకులు అల్లు నరసింహమూర్తి, మాజీ సర్పంచ్ అల్లు గంగరాజు, స్థానిక నాయకులు వియ్యపు కాసులు, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

సర్కారు విద్యతో బంగారు భవిష్యత్: ఎమ్మెల్యే సుందరపు

విశాలాంధ్ర - మునగపాక: సర్కార్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తే పిల్లలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. మండలంలో నాగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అరగంట పాటు ఆయన పాఠాలు బోధించారు. ఈ పాఠశాలలో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని అర్థం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆరు నెలల్లో ప్రభుత్వం విద్యాశాఖలో ఎన్నో మార్పులు తీసుకు వస్తుందన్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రణాళికతో ప్రక్షాళన చేస్తున్నారని అన్నారు. పిల్లలకు ఉపాధ్యాయులకు మధ్య అవినాభావ సంబంధం ఉండాలని అన్నారు. పిల్లల యొక్క ఆరోగ్యంపై కూడా విద్యాశాఖ దృష్టి పెట్టిందని సూచించారు.

రానున్న కాలంలో నాగులపల్లి ఉన్నత పాఠశాలను అభివృద్ధి చేస్తామని, హైస్కూల్ గ్రౌండ్‌ను కూడా ఆధునీకరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, బీజేపీ మండల అధ్యక్షులు మళ్ల కాలేశ్వరరావు, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి మళ్ల వరహానరసింగరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్య, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పట్టణంలో టీడీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గొర్రెల రాజబాబు, పట్టణ మాజీ అధ్యక్షులు మజ్జూరి నారాయణరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దేవవరపు ఆనంద్ కుమార్, గొల్లపల్లి నాగు, తలారి రాజా, భజంత్రీల శివ, గంటా థామస్, వి. బాబ్జి, ఎల్లపు భద్రం, నారాయణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కె.కోటపాడు: రాష్ట్రంలో ఉన్న ప్రతి టీడీపీ కార్యకర్తకు ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పించిన ఘనత రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్‌కే దక్కుతుందని స్థానిక ఎమ్మెల్యే

బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. గురువారం ఈ మండలం చౌడువాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన లోకేష్ జన్మదిన వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు. కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయమన్నారు. కార్యకర్తల కుటుంబాలు ఆర్థికంగా బలపడాలన్న ఉద్దేశంతోనే బీమా సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ నెల 31న నియోజకవర్గంలో ఉన్న ఒక మండలంలో రైతు రుణమేళా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో రైతులు యువజనలు పాల్గొనాలని అన్నారు. అంతకుముందు నారా లోకేష్ పుట్టినరోజున పురస్కరించుకుని కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. పక్కనే ఉన్న పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రొంగలి మహేష్, సర్పంచ్ దాడి ఎరుకు నాయుడు, జూరెడ్డి రాము, సబ్బవరపు రామనాయుడు పాల్గొన్నారు.

యలమంచిలి: మున్సిపాలిటీ పరిధిలో గర్ల్స్ హైస్కూల్లో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ ఆడారి

కమల ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, యలమంచిలి టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు హాజరై మాట్లాడారు. విద్యారంగం అభివృద్ధికి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని, విద్యార్థులు రాబోవు పరీక్షలలో మంచి ఉత్తీర్ణత ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆడారి అదిమూర్తి, పట్టణ కార్యదర్శి ఆడారి రమణబాబు, భీశెట్టి చిన్నారావు, పిల్ల ఆదిబాబు, దేవ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

యస్.రాయవరం: రాష్ట్ర మంత్రి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు

సందర్భంగా రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. పెనుగొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాజీ సర్పంచ్ గోరింట్ల సత్తిబాబు (ఆశ) ఆధ్వర్యంలో రోగులకు పాలు, పండ్లు అందించారు.

రాష్ట్ర భవిష్యత్తు కోసం నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో వైద్యాధికారి రాజేశ్వరి, స్థానిక నాయకులు కెఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం: మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా నర్సీపట్నం ఐదు రోడ్ల జంక్షన్‌లో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో వినాయకుడి గుడిలో ప్రత్యేక పూజలు అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీటీడీ పాలక వర్గ సభ్యుడు నర్సిరెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ లోకేష్ నాయకత్వాన్ని మరింత బలపర్చుకోవాలని, చంద్రబాబు ఆశయాలను నారా లోకేష్ సహకారంతో ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. నర్సిరెడ్డి కష్టానికి గుర్తింపుగా టీటీడీ సభ్యునిగా నియమించారని, నర్సిరెడ్డి అయ్యన్న విజయానికి కృషి చేసిన విషయం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు, దబ్బీరు శ్రీకాంత్, టిడిపి కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

వి.మాడుగుల: రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మాడుగుల బస్టాండ్ ఆవరణలో టిడిపి పట్టణ అధ్యక్షులు వద్దాది రంజిత్ వర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా నారా లోకేష్ పేరు మీద కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. సెయింట్ ఆన్స్ వృద్ధాశ్రమంలోనూ, ఆసుపత్రిలోనూ పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పుప్పాల అప్పలరాజు, టిడిపి మండల అధ్యక్షులు అద్దేపల్లి జగ్గారావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ లెక్కల కాశీబాబు, నందారపు సన్యాసిరావు పాల్గొన్నారు.

కొవ్వూరులో వృథాగా పోతున్న తాగునీరు

విశాలాంధ్ర - రోలుగుంట: మండలంలోని కొవ్వూరు గ్రామంలో స్థానిక వినాయకుడి గుడి వద్ద నుంచి రామకోవెల వరకు తాగునీటి పైప్ లైన్ పగిలి, తాగునీరు వృథా అవుతుంది. గత కొన్ని రోజులుగా నీరు వృథాగా పోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగడంతో నీరు వృథాగా పోతుందని, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, లీకేజీ సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

గ్రామాలలో పశు ఆరోగ్య శిబిరాలు

విశాలాంధ్ర - నాతవరం: గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జనసేన నర్సీపట్నం ఇన్‌చార్జ్ సూర్యచంద్ర అన్నారు. గురువారం చెర్లోపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన పశు ఆరోగ్య శిబిరాన్ని సందర్శించి, అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాలలో పశువులకు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తుందని, పశు సంవర్ధక రంగాన్ని మరింత మెరుగుపరిచే విధంగా నూతన పథకాలను ప్రవేశపెట్టి తోడ్పాటు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.శరణ్య, టిడిపి సీనియర్ నాయకులు లోకారవు పుల్లయ్య నాయుడు పాల్గొన్నారు.

38వ జాతీయ క్రీడలకు తుమ్మపాల క్రీడాకారుడు

విశాలాంధ్ర - అనకాపల్లి: ఈ నెల 28 నుండి ఫిబ్రవరి 14 వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరిగే 38వ జాతీయ క్రిసంత - విభాగంలో ఆంధ్రప్రదేశ్ జట్టుకు "తుమ్మపాల క్రీడా మండలికి" చెందిన బర్నికాన కిరణ్ ఎంపికయ్యాడని క్రీడా మండలి అధ్యక్షులు పీలా వీరు నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. కిరణ్ ఎంపిక పట్ల విశాఖ జిల్లా కోకో అసోసియేషన్ అధ్యక్షులు దాడి జయవీర్, కార్యదర్శి సిహెచ్ఎంఎల్ శ్రీనువాసరావు, కర్రి అప్పారావు, కె.ఎం.నాయుడు, దాడి రామ ప్రసాద్, కర్రీ మన్మధరావు, కర్రి సూర్యనారాయణ, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-మునగపాక: మండలంలో తిమ్మరాజు పేట గ్రామంలో నేతాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు,అనకాపల్లి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు,ఆడారి నాగ సత్యనారాయణ,ఆర్.ఇ.సి.ఎస్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ బీసెట్టి ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

పేజీ : 2

అనకాపల్లి

శుక్రవారం 24, జనవరి 2025

మండల టిడిపి అధ్యక్షుడు దొడ్డి శ్రీను ఆధ్వర్యంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరికలు

పార్టీ కండువా వేసి ఆహ్వానిస్తున్న మాజీ ఎంపీ పప్పల

విశాలాంధ్ర-మునగపాక: మండలంలో నాగులాపల్లి గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు టీడీపీ క్యాంపు కార్యాలయంలో నారాయుడుపాలెం గ్రామ మాజీ సర్పంచ్ కొయ్య పరాలు ఆయన కుమారుడు కొయ్య శేషు సుమారు 50 మంది వైసీపీ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.వీరందరికి మాజీ ఎంపీ,ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు కండువాలు వేసి సాధారంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పప్పల చలపతిరావు మాట్లాడుతూ చాలామంది నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ పట్ల ఆకర్షితులై చంద్రబాబునాయుడు నాయకత్వంలో పనిచేయుటకు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొయ్య రమణ,ఎర్ర రాము తదితరులు పాల్గొన్నారు.

ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు అవగాహన

విశాలాంధ్ర-అనకాపల్లి: కేంద్ర ప్రభుత్వ సంకల్ప పథకంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ , గ్రామీణభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక రీజినల్ అగ్రికల్చరల్ రీసెర్చ్ స్టేషన్ లో ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. రెండవ రోజునజరిగిన కార్యక్రమం లో సుమారు 100 మంది ఔత్సహిక పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు. కార్యక్రమం లో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎన్ గోవిందరావు గ్రామీణ ప్రాంతాలలో తయారు చేసే ఉత్పత్తులను ఓ ఎన్ డి సి లో ఏ విధంగా మార్కెటింగ్ చేసుకోవాలి, బ్రాండిగ్, రిజిస్ట్రేషన్, ప్యాకింగ్ వంటి విషయాల పైన అవగాహన కల్పించారు.

దేవిపురం ఆలయానికి విద్యుత్ దీపాలు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని బాట జంగాలపాలెం గ్రామానికి అనుకొని వున్న దేవీపురం ఆలయానికి విద్యుత్ దీపాలను పునరుద్ధరించినట్లు గ్రామ సర్పంచ్ పడాల వెంకట రమణ తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆనందపురం -అనకాపల్లి జాతీయ రహదారి -16 ఆలయం వరకు గతం లో ఏర్పాటు చేసిన వీధి దీపాలను తిరిగి పునరుద్ధరణ చేసి కొత్త వీధి దీపాలు వేసినట్లు అయన తెలిపారు.ఇకపై దేవిపురం వెళ్లే సందర్శకులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని అయన స్పష్టం చేసారు.ఈ కార్యక్రమం లో ఆర్ ఈ సి ఎస్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ కుమార్, సెక్రటరీ ,లైన్ మెన్ సతీష్ స్వామి, విలేజ్ హెల్పర్,దేవిపురం ట్రస్ట్ సుపర్వైజర్ అనకాపల్లి శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-యలమంచిలి: 33/11 కెవి దార్లపూడి సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి ఏటికొప్పాక ఫీడర్, 11 కెవి కొత్తాలి ఫీడెర్ సంబంధించి లైన్ మెయింటనెన్స్ పనులు (చెట్లు తలగింపు) నిమిత్తం శుక్రవారం నాడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఏటికొప్పాక, కొత్తాలి, పేరంటాలపాలెం, ములకలాపల్లి, మన్యంపాలెం ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని అన్నారు. అవకాశం ఉన్న చోట ఉదయం 4 గంటల నుండి ఉదయం 8 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల సాయంత్రం 5 గంటల వరకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ లకు విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని విద్యుత్ ఈఈ కె.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఉల్లాసంగా జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని సబ్బ వరం మేజర్ పంచాయతీ ,ఆదిరెడ్డిపాలెం గ్రామంలో శ్రీ సీతారాములవారి తీర్థ మహెూత్సవం సందర్భంగా గురువారం రామాలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీలను ఎంపీటీసీ బైలపూడి దేముడు, మాజీ జెడ్పీటిసి కోటాన రాము, మాజీ ఆర్ఈసిఎస్ మాజీ చైర్మన్ కోటాన అప్పారావు ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దారుఢ్యానికి దోహదపడతాయని అన్నారు. ఈ క్రీడా పోటీలలో 20 టీములు పాల్గొనని నిర్వాహకులు తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి 10 వేల, ద్వితీయ బహుమతి 8 వేల, తృతీయ బహుమతి 6 వేల నాలుగో బహుమతి 4 వేల నగదు బహుమతులు అందజేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గొర్లి లక్ష్మీ కనకం , కోటాన రమణ మాస్టారు,గొర్లి ప్రసాద్, కోటాన ఆనంద్, ఆదిరెడ్డిపాలెం యూత్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

భారీగా పెరిగిన చలి, ఇబ్బందులు పడుతున్న ప్రజలు

విశాలాంధ్ర-రోలుగుంట : శీతాకాలం ముగిసే సమయం వచ్చినప్పటికి చలి తీవ్రత రోజురోజుకీ పెరుగుతోంది. ముఖ్యంగా చల్లని గాలులు వీస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బయటకు రావాలంటేనే జనం జంకుతున్నారు. మైదాన ప్రాంతాన్ని తలపించేలా ఉండే రోలుగుంట మండలంలో వాతావరణంలో వచ్చిన మార్పులు నేపథ్యంలో గురువారం ఉదయం 9 గంటలు దాటిన పొగ మంచు దట్టంగా కమ్మేసింది. దీంతో ఉదయాన్నే ఆఫీసులకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై దూరప్రాంతాలకు డ్యూటీకి వెళ్లే వారు.. బైకులను వదిలి ఆటో, బస్సుల బాట పడుతున్నారు. చలి ధాటికి ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడే వారి పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది. శ్వాసకోశ ఇన్ ఫెక్షన్లతో ఆస్పత్రుల బాటపడుతున్నారు. మరీ ముఖ్యంగా చిన్న పిల్లల్లో ఇటీవల న్యూమోనియా కేసులు పెరుగుతున్నాయి. పెరుగుతున్న చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని డాక్టర్లు అలర్ట్ జారీ చేస్తున్నారు. వయస్సు మీదపడిన వారు, శ్వాస సంంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు బయటకు రాకుండా ఉంటే మంచిదని సూచిస్తున్నారు.

పేకాట శిబిరంపై దాడి

విశాలాంధ్ర-దెంకాడ: మండలంలోని మోపాడ గ్రామ సమీపంలో గల మామిడి తోటలో బుధవారం అర్ధరాత్రి పేకాట శిబిరం పై దాడి చేసినట్లు స్థానిక ఎస్సై ఆరంగి సన్యాసినాయుడు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పక్కా సమాచారంతో మోపాడ గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు తెలుసుకొని సిబ్బందితో దాడి చేయగా 8 గురు వ్యక్తులు,1లక్ష 27 వేల130 దొరికినట్లు, అలాగే ఐదు సెల్ ఫోన్లు ఒక మోటార్ సైకిల్ వారి దగ్గర నుండి దొరికిందని తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలిస్తామని తెలిపారు.

కూటమి ప్రభుత్వం కృషితో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి

- నాగులాపల్లిలో మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు
- ఎమ్మెల్యే సుందరపు

విశాలాంధ్ర-మునగపాక: కూటమి ప్రభుత్వం కృషితో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరుగుతుందని అందుకు సీఎం చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నారని యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ తెలిపారు.మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాగులాపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర విద్య,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.రక్తదాన శిబిరాన్ని యలమంచిలి ఎమ్మెల్యే విజయకుమార్,మాజీ ఎంపీ,ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు ప్రారంభించారు.అనంతరం లోకేష్ జన్మదిన కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు,ఎంపీపీ మళ్ల జయలక్ష్మి,వైస్ ఎంపీపీ దేవి,బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మళ్ల కాళేశ్వరరావు,తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి మళ్ల వరహా నర్సింగరావు,జనసేన వీర మహిళ కె.సరోజిని,జెకె బ్రదర్స్,పెతకంశెట్టి రాజునాయుడు,పొలమరశెట్టి నాగు,భీమిశెట్టి వెంకట సత్యనారాయణ,నూక అప్పారావు, హైస్కూల్ కమిటీ చైర్మన్ పొలమరశెట్టి నూకాలయ్య,నీటి సంఘం చైర్మన్ దొడ్డి వీరవెంకటరావు,మండలంలో వివిధ గ్రామాలకు చెందిన కూటమి నాయకులు,కార్యకర్తలు,లోకేష్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

108 కొబ్బరికాయలతో ప్రత్యేక పూజలు

పూజలు నిర్వహించిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ

విశాలాంధ్ర-మునగపాక: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర మానవ వనరుల, విద్య,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా మునగపాక శ్రీ గౌరీ పరమేశ్వరుల ఆలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నారా లోకేష్ పేరు మీద 108 కొబ్బరికాయలు కొట్టి ఆయన ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని ప్రార్థించారు.ఈ సందర్భంగా కర్రి సాయికృష్ణ మాట్లాడుతూ నారా లోకేష్ రాష్ట్రం కోసం ముఖ్యంగా కార్యకర్తల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచించే నాయకుడని ఆయనకు దేవుడు,ప్రజల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

యలమంచిలి తెలుగు యువత ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు

పెంటకోట విజయ్ ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ పాల్గొని ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు,తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి ముసలి నాయుడు,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పెంటకోట విజయ్,ఆడారి జానకి,మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్,విల్లూరి నర్సింగరావు,మునగపాక టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ,బీశెట్టి నాగేష్,రేబాక మాలతి,వేగి దేవత నాయుడు,విల్లూరి సాయిరాం,శరగడం జగన్,భాగ్యరాజు,మునగపాక జనసేన గ్రామ శాఖ అధ్యక్షుడు సూరిశెట్టి అప్పలనాయుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రోలుగుంటలో లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రోలుగుంట: యువగళం పాదయాత్రతో టీడీపీను అధికారంలోకి తీసుకువచ్చి తండ్రికి తగ్గ తనయుడని నిరూపించారని రోలుగుంట గ్రామ వైస్ ప్రెసిడెంట్ సుర్ల నరసింహమూర్తి అన్నారు. గురువారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ 42వ జన్మదిన వేడుకలను ఎంపీటీసీ సుర్ల రామకృష్ణ ఆధ్వర్యంలో రోలుగుంట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైస్ ప్రెసిడెంట్ సుర్ల నరసింహమూర్తి మాట్లాడుతూ.. కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన మొదటి నాయకుడు నారా లోకేష్ అని కొనియాడారు. యువగళం పాదయాత్రతో రాష్ట్ర ప్రజల అభిమానాన్ని పొందడం ద్వారా పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతిఒక్కరికీ తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుని నారా లోకేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, ఐటీడీపీ సభ్యుడు (గ్రామ టీడీపీ ప్రచారకర్త) సురేష్ కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర- కే కోటపాడు : స్థానిక సబ్ స్టేషన్ లో మరమ్మత్ పనులు నిర్వహిస్తున్న దృష్ట్యా నేడు శుక్రవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. కె కోటపాడు చౌడువాడ గొండు పాలెం గుల్లేపల్లి ఏ కోడూరు మేడిచర్ల ఆర్ఎన్ పాలెం దాలివలస గొట్లాం , కే సొంత పాలెం ఆర్లే భీమవరం పైడెంపేట తదితర గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా ఒక ప్రకటనలో కోరారు.

మల్లవరం లో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు

విశాలాంధ్ర-మాకవరపాలెం: మండలం మల్లవరం వెంకటాపురం, లో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ప్రత్యేక శిబిరాల ఏర్పాటులో భాగంగా పశు వైద్య శిబిరం నిర్వహించి సుమారు నూట ఇరవై పశువులకు అంటు వ్యాధులపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం నట్టల నివారణ మందులను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో పశు వైద్యాధికార్లు అనిల్,మణిదీప్, వెటర్నరీ అసిస్టెంట్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-అచ్యుతాపురం : నేడు మండలంలో పలు గ్రామాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఈఈ కే రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు . విద్యుత్ తీగల కింద చెట్టు కొమ్మలు తొలగింపు ప్రక్రియలో భాగంగా దిబ్బపాలెం , జంగులూరు , భోగాపురం , కొనెంపాలెం కుమారపురం , దుప్పుతూరు , మార్టూరు , ఎల్ ధర్మవరం , జి ధర్మవరం గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపి చేస్తున్నట్లు తెలిపారు . వినియోగదారులు సహకరించాలని కోరారు .

ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్న స్థాయికి చేరుకోవాలి

విశాలాంధ్ర-అచ్యుతాపురం : ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు . ఉపాధ్యాయినిలు విద్యార్థినులను ప్రథమ స్థానంలో రాణించేలా కృషి చేయాలన్నారు .

గుండాటలు ఆడుతున్న నలుగురు వ్యక్తులు అరెస్ట్

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని జీవీఎంసీ పరిధిలోని 88వ వార్డు వెదుళ్లనరవ గ్రామంలో గుండాటలు ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు స్థానిక సీఐ పిన్నింటి రమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెదుళ్లనరవ గ్రామంలో ముత్యమాంబ తీర్ధ మహెూత్సవం సందర్భంగా గుండాటలు ఆడుతున్నట్లు ముందస్తు సమాచారం మేరకు అయన తమ సిబ్బంది తో వెళ్లి దాడులు చేసి నలుగురు వ్యక్తులను పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి లక్ష ఐదు వేల ఐదు వందల ముప్పై రూపాయలు, నాలుగు గుళ్ళు, ఒక పట్టా చీజ్ చేసినట్లు తెలిపారు. నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దివ్య పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆతవ రోడ్డు కోసం 27న ధర్నా

అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రామస్తులు నిరసన

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని ఆతవ రహదారిని అభివృద్ధి చేయాలని కోరుతూ ఈనెల 27న ధర్నా నిర్వహించనున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ మేరకు గురువారం ఉదయం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రామస్తులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా బహుజన ఉద్యమకారుడు భాస్కర్ మాట్లాడుతూ నాడు వైసిపి ప్రభుత్వం పాలకుల గాని నేటి తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు గాని ఆతవ రహదారిని పట్టించుకోకపోవడం విచారకరమన్నారు.గ్రామం నుండి ఎటువైపు వెళ్ళాలన్నా రోడ్డు సౌకర్యం లేకపోగా వేసిన మెటల్ రోడ్డు తారు రోడ్డుగా మారుస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఎస్. కోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి కూడా పట్టించుకోలేదన్నారు. అలాగే రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ఎంపీ శ్రీ భరత్ లు కూడా పట్టించుకోకపోవడం విచారకరమన్నారు.ఏళ్ల తరబడి రాళ్లు తేలి రాకపోకలకు కనీస సౌకర్యం లేని రహదారిని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.ఆతవ రోడ్డును అభివృద్ధి చేయాలని కోరుతూ ఈనెల 27న గ్రామస్తులు ధర్నా చేపట్టడం జరుగుతుందని ఇందుకు గ్రామానికి చెందిన యువత మహిళలు గ్రామ పెద్దలు సిద్ధంగా ఉన్నారని,ఈ మేరకు అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతిన భూమి నట్టు ఆతవ భాస్కర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కెర్రి దేముడు, మాజీ సర్పంచ్ బోని నాగరాజు, దప్పు అప్పలరాజు, చప్ప నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ ముత్యమాంబ తీర్ధ మహోత్సవం

అమ్మవారిని దర్శించుకున్న పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని జీవీఎంసీ పరిధి 88 వ వార్డు వెదుళ్ళనరవ, టెక్కలిపాలెం, ఆదిరెడ్డిపాలెం గ్రామాలలో తీర్థ మహెూత్సవాలు ఘనంగా గురువారం నిర్వహించారు. ఆయా గ్రామాల గ్రామ పెద్దలు, ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో గురువారం ఉదయం 6 గంటల నుండి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహించారు. జీవీఎంసీ పరిధి 88వ వార్డు వెదుళ్లనరవ గ్రామంలో శ్రీ ముత్యమాంబ తీర్థ మహెూత్సవం కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడు, గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుఅమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అలాగే ఆదిరెడ్డిపాలెం లో రామాలయం ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో ఘనంగా సీతారాముల తీర్థం నిర్వహించారు. టెక్కలిపాలెం గ్రామంలో గ్రామ సర్పంచ్ గోంప సత్యవమ్మ నాయనప్ప, ఆధ్వర్యంలో ఘనంగా దుర్గాలమ్మ తీర్థ మహెూత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ఇందల వెంకటరమణ, కూటమి నాయకులు శ్రీనివాసరావు, శ్రీకాంత్ , ఈపు అప్పలరాజు, బలిరెడ్డి అప్పలరాజు, ధిల్లేశ్వరావు, సబ్బవరం-2 ఎంపీటీసీ బైలపూడి దేముడు, గ్రామ పెద్దలు కోటాన రాము, కోటాన అప్పారావు , ఆదిరెడ్డి పోతురాజు, కొటాన కోటయ్య, కోటాన దేముడుబాబు, కోటాన కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి కంకణం కట్టుకున్న యువనేత లోకేష్.

నారా లోకేష్ జన్మదిన వేడుకలలో విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్

విశాలాంధ్ర-సబ్బవరం: రాష్ట్ర అభివృద్ధికి రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి, యువనేత నారా లోకేష్ కంకణం కట్టుకున్నారని విశాఖపట్నం ఎంపీ మతుకుమిల్లి శ్రీ భరత్ అన్నారు.మండలంలోని ఇరువాడ దరి పెందుర్తి టీడీపీ ఇంచార్జి గండి బాబ్జి ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్, అనకాపల్లి జిల్లా టిడిపి అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో శ్రీ భరత్ మాట్లాడుతూ దేశంలో పలు రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు బలహీనపడుతున్నాయి.కానీ మన రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీ అయిన టిడిపి బలోపేతం అయిందని, దీనికోసం యువనేత నారా లోకేష్ పాదయాత్ర చేపట్టి ప్రజల్లో చైతన్యం నింపారని అన్నారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పించేందుకు నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఎన్ని కష్టాలు ఉన్నప్పటికీ, ఎన్ని అవంతరాలు ఏర్పడినప్పటికి నారా లోకేష్ పార్టీ శ్రేణులను, ప్రజలను చైతన్యపరిచి టిడిపిని మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత నారా లోకేష్ కే చెందుతుందన్నారు. రాష్ట్రంలో టిడిపి సభ్యత్వం నమోదులు కోటి 20 లక్షలు వరకు నమోదయిందని ఇది రికార్డు అని అన్నారు. దీనితో టిడిపి మరింత బలోపేతం అయిందని అన్నారు.రాష్ట్ర ప్రజల కోసం,రాష్ట్ర అభివృద్ధి కోసం శాయిశక్తులా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. అంతకుముందు జిల్లా టిడిపి అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు,పెందుర్తి టిడిపి ఇన్చార్జ్ గండి బాబ్జి మాట్లాడారు. అనంతరం బర్తడే కేక్ ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా శ్రీ భరత్ కు, జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబుకు గండి బాబ్జి జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, టిడిపి నేతలు పైల జగన్నాథ రావు, మాసవరపు అప్పలనాయుడు, భరణి కాన సాయినాథరావు, రెడ్డి నారాయణరావు, గొంప కృష్ణ, వేగి పరమేశ్వరరావు,కార్పొరేటర్లు బల్ల అప్పారావు, సేనాపతి శంకర్రావు, గండి దేముడు, గవర అప్పారావు, రో%శీ%గళి దేవుడు బాబు, దాసరి వెంకటరమణ, రేసుపూడి రమణ, పల్లా తాతారావు, కోరాడ శ్రీనివాసరావు, ఎం. అక్కుబాబు పెద్దాడ రమణమ్మ, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, టిడిపి అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నారాయణ పబ్లిక్ స్కూల్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర విజయనగరం టౌన్ స్థానిక గాజులరేగ లో ఉన్న నారాయణ పబ్లిక్ పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు ముందుగా విద్యార్థులు ఆర్మీ పోలీస్ దుస్తులు ధరించి నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం సెల్యూట్ చేశారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మొయిద నారాయణరావు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్రోద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. సాయుధ పోరాటంతో బ్రిటిష్ వారిని మన దేశం నుండి తరిమికొట్టి స్వతంత్రాన్ని సాధించవచ్చునని చూపించారన్నారు. ప్రతి విద్యార్థి సుభాష్ చంద్రబోస్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విశాఖ ఎంపీ భరత పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన : ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

విశాలాంధ్ర-వేపాడ : విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్ శుక్రవారం నియోజకవర్గంలో జరగనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని శంకుస్థాపన చేస్తారని శృంగవరపు కోట ఎమ్మెల్యే కోళ్ళ అలలిత కుమారి తెలిపారు. శుక్రవారం ఉదయం 10.30 గంటలకు కొత్తవలస మండల కేంద్రంలో జెడ్పీ షాపింగ్ కాంప్లెక్స్ శంకుస్థాపన,11.30 గంటలకు ఎల్.కోట మండలం రెల్లిగైరమ్మపేటలో వెల్నెస్ సెంటర్, సిసి రోడ్లు శంకుస్థాపన చేస్తారన్నారు.మధ్యాహ్నం 12.30 గంటలకు ఎల్.కోట మండలం నర్సంపేట, కుమ్మపల్లి బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ,అలాగే 2.గంటలకు ఎల్. కోట మండలం మార్లాపల్లి గ్రామంలో ఎల్.జీ రిసార్ట్స్ ప్రారంభోత్సవం మధ్యాహ్నం 3 గంటలకు వేపాడ మండలం కరకవలస గ్రామంలో మారిక బీటీ రోడ్డు నిర్మాణానికి కొరకు భూమి పూజ,సాయంత్రం 4.గంటలకు ఎస్.కోట మండల కేంద్రంలో గల రేగ పుణ్యగిరి బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ సాయంత్రం 4.30 గంటలకు ఎస్.కోట మండలం మూలబోడ్డవర గ్రామంలో సాయిబాబా ఆశ్రమంలో ఆరు పడకల కాన్సర్ కంటైనర్ ప్రారంభించుదురు.సాయంత్రం 6 గంటలకు కొత్తవలస మండలం చింతలపాలెం గ్రామంలో అంగన్వాడీ భవనం,సీసీ రోడ్డు, బీటిరోడ్డుఅభివృద్ధికార్యక్రమాలలో పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమాలలో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొనవల్సిందిగా ఆమె కోరారు.